TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 77 | శనివారం 18 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



సీఎంతో వరుస భేటీలు..

## 'మహా'లో ముదురుతున్న రాజకీయం!

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ)లో ఉత్కంఠ నెలకొనడంతో మహారాష్ట్ర రాజకీయం మరింత ముదురుతోంది. అధికార కూటమికి చెందిన అజిత్ పవార్ వర్గం ఎన్‌సీపీలో, శరద్ పవార్(ఎస్పీ) నేతృత్వంలోని ఎన్‌సీపీ(ఎస్‌పీ)లో అంతర్గత పరిణామాలు వేగంగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో జరిగిన వరుస భేటీలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తెరతీస్తున్నాయి.ఎన్‌సీపీ సీనియర్ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే ఇటీవల సీఎం ఫడణవీస్‌ను కలవడం కూడా చర్చనీయాంశమైంది.

2



అంతరిక్షంలోకి ప్రధాని

## మోదీ రాసిన పోస్ట్‌కార్డు..

స్కైరూట్ సంస్థ రేపు (శనివారం) 'మిషన్ ఆగమన్' పేరిట 'విక్రమ్-1' రాకెట్‌ను శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి పంపనుంది. ఈ రాకెట్ సాంకేతిక పరికరాలతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా తన చేతులతో రాసిన ఓ పోస్ట్‌కార్డును కూడా అంతరిక్షంలోకి తీసుకెళ్లనుంది. ప్రధాని మోదీ ఆ పోస్ట్‌కార్డుపై 'వందేమాతరం' అని రాశారు. ఈ రాకెట్‌లో ప్రధాని మోదీ రాసిన పోస్ట్‌కార్డు మాత్రమే కాకుండా.. ఇస్రోకు చెందిన ప్రస్తుత, మాజీ చైర్మన్లు.. భారతీయ వ్యోమగాములు, స్కైరూట్ బృందం, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రేయోభిలాషులు రాసిన వందలాది చేతిరాత పోస్ట్‌కార్డులు కూడా అంతరిక్షంలోకి వెళ్లనున్నాయి.

2



2

చైనా దగ్గర వందల

## సంఖ్యలో స్టెల్త్ యుద్ధ విమానాలు..

భారత్-చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో.. రక్షణ రంగంలో భారత్‌ను ఆందోళనకు గురిచేసే ఓ సంచలన నివేదిక వెలుగులోకి వచ్చింది. శత్రుదేశాల రాడార్ల కంటికి చిక్కకుండా దాడులు చేయగల స్టెల్త్ యుద్ధ విమానాల విషయంలో చైనా భారత్ కంటే వందల రెట్లు ముందంజలో ఉందని యూఎస్ డిఫెన్స్ జర్నల్ 'ది వార్ జోన్' వెల్లడించింది.వెటరన్ చైనా మిలటరీ వాచర్ ఆండ్రియాస్ రుప్రెఛ్ట్ రాసిన ఆ నివేదిక ప్రకారం.. అత్యంత అధునాతనమైన యుద్ధ విమానాలు 'జీ-20 మైటీ డ్రాగన్' ఉత్పత్తిని చైనా ఊహించని స్థాయిలో పెంచేసింది.

# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి



- జింద్-సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు
- ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టు
- హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలు
- రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగు
- రానున్న కాలంలో మరిన్ని మార్గాల్లో ఈ సేవలు
- భారత్‌లో తొలి హైడ్రోజన్ రైలు..
- జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ

2లో

**భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. దేశంలో హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. హరియాణాలోని జింద్-సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది. ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు.**

హైడ్రోజన్ ద్వారా విద్యుదుత్పత్తి చేసి రైలును నడిపే ఈ సాంకేతికతను డీజిల్ ట్రైన్స్‌కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్‌లో హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలనూ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో భారత్ చేరడం గర్వకారణం. స్వచ్ఛమైన, సుస్థిర సాంకేతికతను రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగుగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు.





## ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్.. నగదు రహిత వైద్య సేవలు ప్రారంభం..



వార్త 2లో

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులను ప్రారంభించారు. అలాగే ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది.




2

దారుణం..

## బాలికకు మాయ మాటలు చెప్పి అత్యాచారం.. ఇద్దరిపై పోక్సో కేసు..

బ్యాంకింగ్ వ్యవస్థలో

## సమూల మార్పులు తీసుకొచ్చాం



2

భారీ ఉగ్ర కుట్ర భగ్నం.. ఐదుగురు

## ఉగ్రవాదుల అరెస్ట్

ఉగ్రవాద అణచివేత చర్యల్లో భాగంగా గుజరాత్ పోలీసులు జైషే మహమ్మద్ టెర్రర్ మాడ్యూల్‌ను ఛేదించారు. పాకిస్థాన్ కేంద్రంగా నడుస్తోన్న ఈ ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. బిలాల్ అభిద్ షేరా, మహమ్మద్ అయూబ్ కడివాల్, మహమ్మద్ షఫీ ముఖి, మహమ్మద్ హసన్ కరాడియా, మహమ్మద్ సునాసరగా వారిని గుర్తించారు. న్యాయస్థానం వీరికి జులై 24 వరకు పోలీసు కస్టడీ విధించింది. ఇటీవల ఎనిమిది మంది జైషే అనుమానితులను గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో అరెస్ట్ చేశారు. దేశంలో ఉగ్రకార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక నెట్‌వర్క్ కోసం వారు యత్నిస్తున్నట్లు తెలిసింది. వారిని విచారిస్తున్నప్పుడే ఈ ఐదుగురి పేర్లు బయటకు వచ్చాయి.

## కీసరలో ఒఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం: ఇద్దరు మృతి

కీసర:

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర వద్ద ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతులు వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం. వాహనం పైనుంచి వెళ్లడంతో మృతదేహాలు నుజ్జునుజ్జుగా మారాయి.

# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి

## జింద్-సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు

## ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టు

## హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలు

## రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగు

## రానున్న కాలంలో మరిన్ని మార్గాల్లో ఈ సేవలు

## భారత్‌లో తొలి హైడ్రోజన్ రైలు..

## జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ



ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. దేశంలో హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిం చారు. హరియాణాలోని జింద్-సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది. ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు. హైడ్రోజన్ ద్వారా విద్యుదుత్పత్తి చేసి రైలును నడిపే ఈ సాంకేతికతను డీజిల్ ట్రైన్స్‌కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలనూ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో భారత్ చేరడం గర్వకారణం. స్వచ్ఛమైన, సుస్థిర సాంకేతికతను రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగుగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు.

### హైడ్రోజన్ రైలు ప్రత్యేకతలు:

10 బోగీలతో కూడిన హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలు
1,200 కిలోవాట్ల సామర్థ్యమున్న హైడ్రోజన్ ప్రొపల్షన్ వ్యవస్థ
గరిష్ఠంగా గంటకు 75 కిలోమీటర్ల వేగంతో నడిచే సామర్థ్యం

**ఒకేసారి సుమారు 2,600 మంది వరకు ప్రయాణించే వెసులుబాటు**

జింద్ జంక్షన్, గోహానా, సోనిపట్ సహా పలు స్టేషన్లలో స్టాప్స్
హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో ఇప్పుడు భారత్ కూడా చేరింది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. రానున్న కాలంలో మరిన్ని మార్గాల్లో ఈ సేవల్ని విస్తరించే అవకాశాలున్నాయి. ఇది రైల్వే రంగంలో కాలుష్య నియంత్రణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, స్వచ్ఛ ఇంధన వినియోగానికి కొత్త దిశను చూపనుంది. జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి దేశాలు హైడ్రోజన్ ఆధారిత రైలు సాంకేతికతను ఇప్పటికే అభివృద్ధి చేస్తున్నాయి. కాగా.. ప్రపంచంలోనే తొలి హైడ్రోజన్ ప్యాసింజర్ రైలును జర్మనీ ప్రవేశపెట్టింది. 2002లో అల్‌స్టోమ్ కొరాడియా ఐలింట్ రైలు ఎలాంటి ఇంధనం లేకుండా 1,175 కి.మీ. ప్రయాణించి రికార్డు సృష్టించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో 2024లో తొలి హైడ్రోజన్ రైలు సేవలు ప్రారంభమయ్యాయి. అయితే.. 2027 నాటికి జపాన్.. తొలి హైడ్రోజన్ హైబ్రిడ్ రైలును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.

# సీఎంతో వరుస భేటీలు.. 'మహా'లో ముదురుతున్న రాజకీయం!

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ)లో ఉత్కంఠ నెలకొనడంతో మహారాష్ట్ర రాజకీయం మరింత ముదురుతోంది. అధికార కూటమికి చెందిన అజిత్ పవార్ వర్గం ఎన్‌సీపీలో, శరద్ పవార్(ఎస్పీ) నేతృత్వంలోని ఎన్‌సీపీ(ఎస్పీ)లో అంతర్గత పరిణామాలు వేగంగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో జరిగిన వరుస భేటీలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తెరతీస్తున్నాయి.ఎన్‌సీపీ సీనియర్ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే ఇటీవల సీఎం ఫడణవీస్‌ను కలవడం కూడా చర్చనీయాంశమైంది. ఆ మరుసటి రోజే డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ కుమారుడు, ఎంపీ పార్థ్ పవార్ కూడా ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలపై అధికారికంగా ఎలాంటి సమాచారం అందకపోయినా.. రాజకీయంగా మాత్రం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక.. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో తమకు ప్రాధాన్యం తగ్గిందనే అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ మరణానంతరం.. ఆయన సతీమణి సునేత్ర పవార్ పార్టీ బాధ్యతలు చేపట్టగా, కుమారుడు పార్థ్ పవార్ కూడా పార్టీ వ్యవహారాల్లో ఎక్కువగా కల్పించుకుంటుండంతో కొందరు సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అయితే.. పార్టీని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ప్రఫుల్ పటేల్ ఇటీవల బహిరంగంగా అనడం ఈ వాఖ్యలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. మరోవైపు పార్టీ జాతీయ కార్యదర్శి సచ్చిదానంద్ సింగ్.. సునేత్ర పవార్‌ను పార్టీ అధ్యక్షురాలిగా నియమించడాన్ని ప్రశ్నిస్తూ, ఆ ఎన్నిక చెల్లదని బహిరంగంగా వ్యాఖ్యానించడమూ పార్టీలో అసంతృప్తిని బయటపెట్టింది. మరోవైపు.. ఎస్పీ వర్గానికి చెందిన సీనియర్ నేత జయంత్ పాటిల్ కూడా ఇదే సమయంలో సీఎం ఫడణవీస్‌ను కలవడం రాజకీయ చర్చలకు మరింత ఊతమిచ్చింది. ప్రత్యర్థి వర్గాలకు చెందిన ముగ్గురు కీలక నేతలు ఏకకాలంలో ఇలా సీఎంను కలవడం వెనుక రాజకీయ ప్రాధాన్యం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే.. ఈ సమావేశాలు పూర్తిగా పాలనా అంశాలకే సంబంధించినవని సునీల్ తట్కరే స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ కోణమేమీ లేదని, విలీనంపైనా ఎలాంటి చర్చ జరగలేదని ఆయన చెప్పారు. అజిత్ పవార్ జీవించి ఉన్న సమయంలోనే రెండు ఎన్‌సీపీ వర్గాల విలీనంపై చర్చలు జరిగాయని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలేమీ లేవని పేర్కొన్నారు. మరోవైపు, ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు శరద్ పవార్ వర్గానికి చెందిన కొందరు నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే శరద్ పవార్ వర్గం ఈ వార్తలను ఖండించింది. తమ పార్టీ ఇప్పటికీ ఇండియా కూటమితోనే కొనసాగుతోందని ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే స్పష్టం చేశారు. అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడకపోయినా, వరుస భేటీలు, పార్టీల్లో పెరుగుతున్న అసంతృప్తి, విలీనం లేదా రాజకీయ పునర్వ్యవస్థీకరణపై వినిపిస్తున్న ప్రచారం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రానున్న రోజుల్లో ఈ పరిణామాలు ఎలాంటి మలుపు తిప్పుతాయనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

# అంతరిక్షంలోకి ప్రధాని మోదీ రాసిన పోస్ట్‌కార్డు..

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

స్కైరూట్ సంస్థ రేపు (శనివారం) 'మిషన్ ఆగమన్' పేరిట 'విక్రమ్-1' రాకెట్‌ను శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి పంపనుంది. ఈ రాకెట్ సాంకేతిక పరికరాలతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా తన చేతులతో రాసిన ఓ పోస్ట్‌కార్డును కూడా అంతరిక్షంలోకి తీసుకెళ్లనుంది. ప్రధాని మోదీ ఆ పోస్ట్‌కార్డుపై 'వందేమాతరం' అని రాశారు. ఈ రాకెట్‌లో ప్రధాని మోదీ రాసిన పోస్ట్‌కార్డు మాత్రమే కాకుండా.. ఇస్రోకు చెందిన ప్రస్తుత, మాజీ చైర్మన్లు.. భారతీయ వ్యోమగాములు, స్కైరూట్ బృందం, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రేయోభిలాషులు రాసిన వందలాది చేతిరాత పోస్ట్‌కార్డులు కూడా అంతరిక్షంలోకి వెళ్లనున్నాయి.భారత గడ్డపై నుంచి అంతరిక్ష కక్ష్యలోకి వెళుతున్న మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ విక్రమ్-1 కావటం విశేషం. ఇది దాదాపు 7 అంతస్తుల భవనం ఎత్తు ఉంటుంది. పూర్తిగా కార్బన్ కాంపోజిట్‌తో తయారు చేసిన ఈ రాకెట్ ఇంజన్లను 3ఊ-ప్రింటింగ్ టెక్నాలజీ ద్వారా తయారు చేశారు. ఇది భూమికి దగ్గరగా ఉండే కక్ష్యలోకి 350 కేజీల బరువును తీసుకెళ్లగలదు. 2022 నవంబర్ నెలలో స్కైరూట్ సంస్థ 'విక్రమ్-ఞా' అనే చిన్న రాకెట్‌ను విజయవంతంగా పరీక్షించింది. ఇప్పుడు పూర్తి స్థాయి ఉపగ్రహాలను మోసుకెళ్లే 'విక్రమ్-1'తో సరికొత్త చరిత్ర సృష్టించడానికి సిద్ధమైంది.

### ఆ ముగ్గురు గ్రేట్ సైంటిస్టులకు ఘన నివాళి..

విక్రమ్-1 రాకెట్ ద్వారా సాంకేతిక పరికరాలు, పోస్టు కార్డులు మాత్రమే కాదు.. మైక్రో-ఆర్ట్‌ను కూడా అంతరిక్షంలోకి పంపనున్నారు. భారతదేశానికి చెందిన ముగ్గురు గొప్ప సైంటిస్టులు.. సర్ సీవీ రామన్, డాక్టర్ విక్రమ్ సారాభాయ్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంల సూక్ష్మ విగ్రహాలను స్కైరూట్ సంస్థ అంతరిక్షంలోకి పంపనుంది. మైక్రో ఆర్టిస్ట్ అజయ్ కుమార్ మట్టెవాడ.. 18 క్యారెట్ల బంగారంతో ఒక చిన్న రాకెట్ ఆకృతిని తయారు చేసి.. అందులో ఈ ముగ్గురు సైంటిస్టుల విగ్రహాలను చెక్కారు. భారతదేశాన్ని అంతరిక్ష రంగంలో సూపర్ పవర్‌గా నిలిపిన ఆ ముగ్గురు మహానుభావుల గౌరవార్థం స్కైరూట్ ఈ వినూత్న ప్రయత్నం చేస్తోంది.

# చైనా దగ్గర వందల సంఖ్యలో స్టైల్త్ యుద్ధ విమానాలు..

## ఇండియా దగ్గర ఎన్ని ఉన్నాయంటే..

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత్-చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో.. రక్షణ రంగంలో భారత్‌ను ఆందోళనకు గురిచేసే ఓ సంచలన నివేదిక వెలుగులోకి వచ్చింది. శత్రుదేశాల రాడార్ల కంటికి చిక్కకుండా దాడులు చేయగల స్టైల్త్ యుద్ధ విమానాల విషయంలో చైనా భారత్ కంటే వందల రెట్లు ముందంజలో ఉందని యూఎస్ డిఫెన్స్ జర్నల్ 'ది వార్ జోన్' వెల్లడించింది.వెటరన్ చైనా మిలటరీ వాచర్ ఆండ్రియాస్ రుప్రెప్ట్ రాసిన ఆ నివేదిక ప్రకారం.. అత్యంత అధునాతనమైన యుద్ధ విమానాలు 'జీ-20 మైటీ డ్రాగన్' ఉత్పత్తిని చైనా ఊహించని స్థాయిలో పెంచేసింది. ప్రస్తుతం చైనా సైన్యం వద్ద ఏకంగా 500 ఆపరేషనల్ స్టైల్త్ ఫైటర్ జెట్లు ఉన్నాయి. చైనా యుద్ధ ప్రాతిపదికన వందల సంఖ్యలో స్టైల్త్ విమానాలను సిద్ధం చేసుకుంటోంది. ప్రస్తుతానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ వద్ద ఒక్క స్టైల్త్ యుద్ధ విమానం కూడా లేదు.చైనా ఇప్పటికే ఈ జీ-20 రకం యుద్ధ విమానాలను భారత సరిహద్దులకు 150 కిలోమీటర్ల దూరంలో మోహరించింది. ఆధునిక యుద్ధాలలో ఈ విమానాలు శత్రువుల ఎయిర్ డిఫెన్స్ వలయాన్ని సులభంగా ఛేదించి మొదటి దెబ్బ కొట్టగలవు. భారతదేశం స్వదేశీ సాంకేతికతతో స్టైల్త్ ఫైటర్ 'ూవీజూ'ని అభివృద్ధి చేస్తోంది. అయితే, ఆ యుద్ధ విమానాలు పూర్తి స్థాయిలో సైన్యంలోకి రావడానికి మరో పదేళ్ల సమయం పడుతుంది.

# ధర్మదీపం వెలిగించే న్యాయవీరులకు అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు:చింతల నిర్మల రెడ్డి(వైస్ ప్రెసిడెంట్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్,తెలంగాణ).

న్యాయం అనే నింగిలో వెలిగే నక్షత్రం న్యాయవాది.
నిజం అనే మార్గంలో నడిపించే దివ్య దీపం న్యాయవాది.
బడుగు బలహీనుల బాధను తన వాదనగా మార్చి,బాధితుని కన్నీటిని న్యాయ విజయంగా తీర్చే మహోన్నత వ్యక్తి.
రాజ్యాంగ విలువలే మీ శ్వాస,
ధర్మ పరిరక్షణే మీ ధ్యేయం.
సత్యమే మీ ఆయుధం.
న్యాయమే మీ జీవన మార్గం.
సత్యం కోసం సాగిన ప్రతి అడుగు సమాజానికి ఆదర్శం కావాలి.
ధర్మం కోసం పలికిన ప్రతి వాదన దేశానికి దిక్సూచి కావాలి.
యువ న్యాయవాదులారా...
నిజం పక్షాన నిబద్ధతతో నిలవండి.
ధర్మం కోసం ధైర్యంగా పోరాడండి.
ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే న్యాయసేవకులుగా చరిత్రలో నిలిచిపోండి.
న్యాయం ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలి.
అదే ప్రజాస్వామ్యానికి ప్రాణం,
అదే రాజ్యాంగానికి గౌరవం,
అదే మన భారతదేశ మహోన్నత సంప్రదాయం.
అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా
న్యాయవాదులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.



# బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చాం

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

పల్నాడు, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రతి గ్రామానికీ బ్యాంక్ సేవలు అందించడమే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. నరసరావుపేటలో నిర్వహించిన క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2014 నుంచి గ్రామాలకు బ్యాంక్ సేవలను అందించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిరర్థక ఆస్తులతో బ్యాంకుల పనితీరు బాగుండేది కాదని.. బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చామన్నారు. తోపుడు బండ్ల వారికి గ్యారంటీ లేకుండా బ్యాంకు లోన్లు వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వమే వారికి అండగా నిలబడి లోన్లు అందజేసిందన్నారు.బ్యాంకు నుంచి లోన్లు తీసుకోవాలనే ఆలోచన గతంలో చాలామందికి ఉండేది కాదని కేంద్ర మంత్రి తెలిపారు. మోదీ సూచనలతో ప్రజల వద్దకే బ్యాంకులు వెళ్తున్నాయన్నారు. దీని వల్ల ఈరోజు లక్షల మందికి సులువుగా లోన్లు అందుతున్నాయని చెప్పారు. కేవలం నరసరావుపేటతోనే ఆగేది లేదని.. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చాలా చేస్తామని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ నేతలు చెప్పిన వారికి మాత్రమే బ్యాంకర్లు లోన్లు ఇచ్చేవారని.. వాళ్లు తిరిగి చెల్లించకపోవటంతో ఎన్నో ఇబ్బందులు వచ్చాయని వ్యాఖ్యానించారు. ఇప్పుడు గ్రామగ్రామానికి బ్యాంకులు వెళ్లి అక్కడ ప్రజల అవసరాలను కనుక్కుని లోన్లు ఇస్తున్నారని తెలిపారు. అర్హత ఉన్న వారికి తప్పకుండా లోన్లు వచ్చేలా చర్యలు తీసుకున్నామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# ఈనెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి.

భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు యారవ శ్రీనివాస్.

నేరేడుచర్ల:- జూలై 17 అన్వేషనేత్రం

నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు యారవ శ్రీనివాస్ తో కలిసి శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులను దగా చేస్తున్నాయని మండిపడ్డారు,హెల్త్ టెస్టుల పేరుతో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని



విమర్శించారు.కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలన్నారు.ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన జీవో నెంబర్ 12 రద్దు చేసి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వమే అందించాలన్నారు.సిపిఎస్ సంస్థ హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేసి కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వెల్ఫేర్ బోర్డులో ఉన్న 54 వేల పెండింగ్ క్లైమ్ ల నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.కార్మికుల హక్కుల రక్షణ కోసం కార్మికులంతా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సంక్షేమ పథకాల అమలుకై ఐక్యంగా పోరాడి విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్,జిల్లా కమిటీ సభ్యులు,మండల కోశాధికారి గుంజ రవీందర్,కరీముల్లా, బిక్షం,దుబాయ్ మేస్త్రి, ఈశ్వరయ్య,నరేష్,శివ, కరుణాకర్ తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# నైట్‌బీట్‌కు మరింత బలం.. పోలీసులకు భద్రతా సామగ్రి పంపిణీ.. శరత్ చంద్ర పవార్,ఐపీఎస్

**నల్లగొండ, జులై 17 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

జిల్లాలో రాత్రివేళల పోలీసు నిఘాను మరింత సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ కీలక చర్యలు చేపట్టింది. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు నైట్‌బీట్ వ్యవస్థను బలోపేతం చేస్తూ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ప్రతిఫలక జాకెట్లు, వెలుగు సంకేత దండాలు, పీచు లాఠీలను జిల్లా పోలీసు అధికారి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రివేళల్లో నేరాల నివారణలో నైట్‌బీట్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలు, చీకటి వీధులు, కాలనీలు, ప్రధాన కూడళ్లు, జాతీయ, రాష్ట్ర రహదారులపై




నిరంతరం అప్రమత్తంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో పోలీసుల భద్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రతిఫలక జాకెట్ల వల్ల రాత్రివేళ వాహనదారులకు పోలీసులు స్పష్టంగా కనిపించి ప్రమాదాల ముప్పు తగ్గుతుందని చెప్పారు. వెలుగు సంకేత దండాలు రాకపోకల నియంత్రణ, వాహనాల తనిఖీలు, అత్యవసర పరిస్థితుల్లో హెచ్చరికలు జారీ చేయడంలో ఉపయోగపడతాయని వివరించారు. పీచు లాఠీలు శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అవసరమైన సందర్భాల్లో ఆత్మరక్షణ, చట్ట అమలుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి నైట్‌బీట్ అధికారి తన పరిధిలోని గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాలు, నగదు యంత్రాలు, బ్యాంకులు, బంగారు ఆభరణాల దుకాణాలు, ఒంటరి ఇళ్ల వంటి సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను వెంటనే తనిఖీ చేసి అవసరమైతే ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దొంగతనాలు, గొలుసు లాక్కెళ్లే ఘటనలు, వాహనాల చోరీలు తదితర ఆస్తి సంబంధిత నేరాలను ముందుగానే అరికట్టేలా గస్తీని మరింత పటిష్టం చేయాలని చెప్పారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందేలా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, రాత్రివేళల్లో ఒంటరిగా ప్రయాణించే మహిళలు, వృద్ధులు, అత్యవసర సహాయం కోరే వారికి వెంటనే స్పందించి పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, భద్రత, విధి నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎస్పీ, ఆధునిక సాంకేతిక పరికరాలు, భద్రతా సామగ్రిని అందుబాటులోకి తెచ్చి పోలీసింగ్‌ను మరింత ఆధునికీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు అధికారి రమేష్, సాయుధ విభాగ ఉప పోలీసు అధికారి శ్రీనివాసులు, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగిని టెక్స్‌టైల్స్ 69వ వార్షికోత్సవ బంపర్ డ్రా

### హోండా యాక్టివా గెలుచుకున్న వంశీకృష్ణ

**నల్లగొండ, జులై 17 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

జగిని టెక్స్‌టైల్స్ 69వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన బంపర్ డ్రా కార్యక్రమం శుక్రవారం సంస్థ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన



ఆర్డీఓ శ్రీ వై. అశోక్ రెడ్డి చేతుల మీదుగా లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీ వై. అశోక్ రెడ్డి మాట్లాడుతూ, 69 సంవత్సరాలుగా వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొంటూ జగిని టెక్స్‌టైల్స్ విజయవంతంగా కొనసాగడం అభినందనీయమన్నారు. వ్యాపార రంగంలో నాణ్యత, నమ్మకం, వినియోగదారులతో సత్సంబంధాలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కష్టమర్లను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంస్థ సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. జగిని టెక్స్‌టైల్స్ మరిన్ని సంవత్సరాలు విజయవంతంగా కొనసాగాలని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.కార్యక్రమానికి కార్పొరేటర్ హాజీ గారు హాజరై సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు ఉత్సాహంగా పాల్గొని బంపర్ డ్రాను వీక్షించారు.బంపర్ బహుమతిగా ప్రకటించిన హోండా యాక్టివాను లక్కీ కూపన్ నెంబర్ 734 విజేత ఎం. వంశీకృష్ణ (తండ్రి: జన్నారెడ్డి) గెలుచుకున్నారు.



కన్సలేషన్ బహుమతుల్లో భాగంగా లక్కీ కూపన్ నెంబర్ 1139కు ఎం. నాగేంద్ర, లక్కీ కూపన్ నెంబర్ 0129కు రాచమల్ల సాషా విజేతలుగా నిలిచారు.జగిని టెక్స్‌టైల్స్ యాజమాన్యం మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి ఆదరిస్తున్న వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కష్టమర్ల కోసం మరిన్ని ఆకర్షణీయమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.



# ధర్మేంద్ర ప్రధాన్ చే రాజీనామా చేయించాలి

### సోనం వాంగ్ చుక్ ప్రాణాలు కాపాడాలి

### ప్రజా సంఘాల డిమాండ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :17 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సోనమ్ వంగ్చుక్ ఆమరణ నిరాహార దీక్ష 20వ రోజుకు చేరినా కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ విద్యావేత్త , పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్చుక్ నీట్ పేపర్ లీకేజీ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని ,నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖామంత్రిచే రాజీనామా చేపించాలని డిమాండ్ చేస్తూ 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కేంద్రం స్పందించకపోవడం సరైన విధానం కాదని, ప్రజా ఉద్యమాలను గౌరవించి ధర్మేంద్ర ప్రధాన్చే రాజీనామా చేపించి వాంగ్ చుక్ విలువైన జీవితాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ పరీక్షలు లీక్ అంశాన్ని ప్రభుత్వాలు తీవ్రంగా పరిగణించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య సిపిఎం పార్టీ నాయకులు మట్టిపల్లి సైదులు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రేపాక లింగయ్య డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్,పాల్వాయి బిక్షం , కె యోగానంద, బయ్య దేవేందర్, ఫజల్ ఆబ్ ఖాన్, ఏ గణిత,కరీం ,కోటయ్య, మాధవరెడ్డి ,విద్యార్థి సంఘ నాయకులు ఆవుల నాగరాజు , చర్లపల్లి వెంకటయ్య,నవీన్, మెంతబోయిన సైదులు, రామకృష్ణ, క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయంలో గందరగోళం ..నత్తనడకన పనులు..

### అగమ్యగోచరంలో ప్రజలు, విద్యార్థులు

### 20 రోజులు కావస్తున్నా క్యాస్ట్, ఇన్కమ్, రేషన్ కార్డుల పెండింగ్

### గత కార్డుల్లో పేరుతొలగించుకొని నూతన కార్డుల కోసం అప్లై చేసుకున్న లబ్ధిదారుల ఆవేదన...




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :17 ( అన్వేషనేత్రం ):**

స్థానిక జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ లో పరిస్థితులు గందరగోళంగా మారాయి. రోజుకో ట్రాన్స్ఫర్, రోజుకో అధికారి. నత్త నడకన పనులు. వివరాల్లోకెళ్తే.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను నూతనంగా వివాహం చేసుకున్న జంటలు వారి యొక్క తల్లిదండ్రుల రేషన్ కార్డు నుంచి డిలీట్ చేసుకుని కొత్తగా ఆన్లైన్ చేసుకున్నారు. వారి తల్లిదండ్రుల రేషన్ కార్డులో ఉన్న తమ పేరును తొలగించుకుని, తమ కుటుంబానికి స్వంతంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఆన్లైన్ అప్లికేషన్ చేసుకున్నారు. నూతన రేషన్ కార్డు వస్తుందని, గతంలో ఉన్న వారి పేరును తొలగించుకొని, కొత్త రేషన్ కార్డు జారీకాక భయాందోళనకు గురవుతున్నారు. గత 20 రోజులుగా సూర్యాపేట ఎమ్మార్వో ఆఫీస్ నందు అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ రేషన్ కార్డులను సంబంధిత జిల్లా సివిల్ సప్లై ఆఫీస్ కు ఫార్వర్డ్ చేయకుండా తాత్సారం చేస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికే ఒక నెల రేషన్ బియ్యం కోల్పోయామని, అధికారుల నిర్లక్ష్యంతో మరో నెల కోల్పోయే ప్రమాదం ఉందని, ఒకవేల రేషన్ కార్డుల సైట్ క్లోజ్ అవుతుందేమోనని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి ఆన్లైన్ చేసుకున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# సూర్యాపేటలో ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులకు ఒక రోజు మార్కెటింగ్ అవగాహన కార్యక్రమం

**సూర్యాపే ట జిల్లా ప్రతినిధి జులై :17 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్యాలయం, హైదరాబాద్ సమన్వయంతో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కోసం మార్కెటింగ్, బ్రాండింగ్‌పై ఒక రోజు అవగాహనకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు మార్కెటింగ్, ఆర్థిక అక్షరాస్యత, ఈ-వాణిజ్యం, వ్యవస్థాపకత అభివృద్ధి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. వ్యాపార అభివృద్ధికి అవసరమైన మార్కెటింగ్ విధానాలు, ఉత్పత్తుల ప్రచారం, డిజిటల్ వాణిజ్యం, ఆర్థిక నిర్వహణ, స్వయం ఉపాధి అవకాశాలపై నిపుణులు విలువైన సూచనలుఅందించారు.ఈ కార్యక్రమంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్యాలయం, హైదరాబాద్ సహాయ సంచాలకులు నవీన్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రధాన నిర్వాహకులు భారతి, వ్యవస్థాపకత అభివృద్ధి కేంద్రం మేనేజర్ నరేష్, సహాయ మేనేజర్లు రాజు, ప్రసాద్, భారతీయ స్టేట్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయ మేనేజర్ ప్రవీణ్, డొమైన్ నిపుణులు శ్రీ యశ్వంత్, శ్రీ వీరేందర్, భాగ్యరెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# మోత్కూర్‌కు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

### నాలుగు మండలాల ప్రజలకు చేరువలో న్యాయసేవలు

### మూడు నుంచి నాలుగు నెలల్లో తాత్కాలిక భవనంలో ప్రారంభం

### ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెర.. ఎమ్మెల్యే మందుల సామెల్ కృషి ఫలితం

ఉమ్మడి నల్లగొండ/మోత్కూర్ (సన్వేషనేత్రం ప్రతినిధి ) :యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు కీలక ముందడుగు పడింది. ఆర్థిక శాఖ ఆమోదం అనంతరం మూడు నుంచి నాలుగు నెలల్లో తాత్కాలిక భవనంలో కోర్టు కార్యకలాపాలు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కోర్టుతో పాటు అవసరమైన న్యాయశాఖ సిబ్బంది, ఉద్యోగుల నియామకం కూడా చేపట్టనున్నారు. దీంతో మోత్కూర్, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), గుండాల మండలాల ప్రజలకు న్యాయసేవలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఈ నాలుగు మండలాలకు చెందిన ప్రజలు రామన్నపేట, ఆలేరు కోర్టులకు వెళ్లాల్సి వస్తోంది. రవాణా సౌకర్యాల కొరతతో ఒక కేసు విచారణ కోసం రోజంతా సమయం వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణ వ్యయం, సమయ నష్టం, శారీరక శ్రమతో ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మోత్కూర్‌లో కోర్టు ఏర్పాటుతో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.




కోర్టు ఏర్పాటుకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ నిరంతరంగా కృషి చేశారు. ఎన్నికైన వెంటనే సంబంధిత శాఖలకు ప్రతిపాదనలు పంపించడంతో పాటు ఇటీవల హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గోవర్ధన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. మోత్కూర్, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), గుండాల మండలాల ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని మోత్కూర్‌లోనే కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం ఈ నాలుగు మండలాలకు చెందిన సుమారు 1,800 కేసులు వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని వివరించినట్లు తెలిసింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ, మోత్కూర్ గతంలో తాలూకా కేంద్రంగా కొనసాగిందని, అయినప్పటికీ కోర్టు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్ననాటి నుంచి ఈ ప్రాంత ప్రజలు న్యాయపరమైన పనుల కోసం ఉదయం బయలుదేరి రాత్రి తిరిగి వచ్చే పరిస్థితిని ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. అందుకే కోర్టు ఏర్పాటును లక్ష్యంగా చేసుకుని నిరంతర ప్రయత్నాలు చేశానని, ఆర్థిక శాఖ అనుమతి లభించిన వెంటనే మూడు నుంచి నాలుగు నెలల్లో కోర్టు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు సత్వర న్యాయసేవలు అందించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

సమాచారం ప్రకారం, ఇటీవల రామన్నపేట, ఆలేరు కోర్టుల్లో ఈ నాలుగు మండలాలకు సంబంధించిన పెండింగ్ కేసుల వివరాలను అధికారులు సేకరించారు. 1994లోనే మోత్కూర్‌లో కోర్టు ఏర్పాటు ప్రతిపాదన తుది దశకు చేరినా అప్పటి పరిస్థితుల కారణంగా అది ఆలేరుకు వెళ్లినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఇటీవల కూడా మోత్కూర్‌కు రావాల్సిన కోర్టు చౌటుప్పల్‌కు మళ్లినట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు కోర్టు ఏర్పాటుకు ఆమోదం లభించడం ప్రాంత ప్రజల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. కోర్టు అందుబాటులోకి వస్తే వేలాది కుటుంబాలకు సమయం, ధనం ఆదా కావడంతో పాటు న్యాయసేవలు మరింత చేరువ కానున్నాయి.

# పేద విద్యార్థులకు భోజన పాత్రల పంపిణీ.. చీమలగడ్డ పాఠశాలలో హరితహారం

**నల్లగొండ జులై 17 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీమలగడ్డ ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో గురువారం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా చదువుకుంటున్న 30 మంది నిరుపేద విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సామగ్రిని క్లబ్




పోషక సభ్యుడు, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు రేపాల సతీశ్ తన సొంత నిధులతో అందించారు. క్లబ్ అధ్యక్షుడు మారుపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి బాణాల రామ్‌రెడ్డి విద్యార్థులకు వాటిని అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ప్రచార కార్యదర్శి చిక్కుల సుధాకర్, నిర్వహణ కార్యదర్శి రాచకొండ శ్రీధర్, సాంస్కృతిక కార్యదర్శి సామంతపురి మురళి, పిల్లలమర్రి శ్రీనివాస్, ఒట్టే సైదులు, గౌరవ సలహాదారు పండుగ తిరుమలయ్య, తనిఖీ కమిటీ సభ్యుడు పోతుల రామచంద్రయ్యతో పాటు క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.







RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# పంజాబ్‌లో రగులుతున్న రాజకీయం



దృఢమైన 'సామాజిక సంకీర్ణం' (సోషల్ కోయలీషన్) మద్దతు అనుభవిస్తున్న పార్టీ 'ఆప్' భౌగోళికంగా కూడా పంజాబ్ రాష్ట్రమంతటా విస్తరించి ఉంది. రాష్ట్రంలో ఇప్పుడు నెలకొని ఉన్న రాజకీయ వాతావరణాన్ని సానుకూలంగా మలచుకొని తిరిగి అధికారం నిలబెట్టుకునే మిషన్‌లో అది నిమగ్నమైంది. జాతీయ రాజకీయాల్లో విపక్ష 'ఇండియా కూటమి'లో తనకు సహచరపక్షమైన కాంగ్రెస్ ఇక్కడ ఆప్‌కు ప్రధాన ప్రత్యర్థి! ప్రభుత్వ వ్యతిరేకతను సొమ్ము చేసుకోగలిగే సంస్థాగత వ్యవస్థ రాష్ట్రమంతా విస్తరించి ఉన్న కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటల్లో పీకల్లోతుకు కూరుకుపోయి ఉంది. వాటి నుంచి బయటపడి, ఐక్యత సాధించి, ఎన్నికల నాటికి ఆప్‌ను ఢీకొట్టి ఆధిక్యత సాధించగలిగేనా? అన్న సందేహాలున్నాయి. ఇతర ముఖ్య పార్టీలయిన శిరోమణి అకాలీదళ్, బిజెపిలకు ఆ స్థాయి లేదు. సంప్రదాయక సిక్ ఓటర్లలో ప్రాబల్యం ఉన్న అకాలీదళ్ 2012 తర్వాత క్రమంగా బలహీనపడుతూ వస్తోంది. ఇదీ పంజాబ్‌లో ఇప్పుడున్న రాజకీయ పరిస్థితి! మజ్హ, దోబ, మాల్వ మూడు ప్రధాన ప్రాంతాలుగా విడిపోయి ఉన్న పంజాబ్‌లో ఒక్కో ప్రాంతంలో ఒక్కో రాజకీయ ప్రాబల్యం, ఆధిపత్యపు హెచ్చుతగ్గులు విస్పష్టంగా కనిపిస్తాయి. ఇటీవలి పరిణామాల్లో.. యువ నాయకుడు రాఘవ్ చద్దాతో పాటు మొత్తం ఏడుగురు ఆప్ రాజ్యసభ సభ్యులు పార్టీ మారి బిజెపిలో చేరడం ఆప్‌కు పెద్ద దెబ్బే! పెద్దల సభలో పార్టీ బలం పది నుంచి మూడుకు పడిపోవడమే కాకుండా పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు సంస్థాగతంగా పార్టీని బలహీనపరిచే పరిణామమే! కానీ, అది తమకు అదనపు నైతిక స్థయిర్యాన్ని ఇచ్చిందని పార్టీ చెప్పుకుంటోంది. ఏ రకంగా చూసినా ఈ ఎన్నికలు అటు ఆప్‌కు, ఇటు కాంగ్రెస్, బిజెపిలకు ముఖ్యమైనవే! ఎన్నికలకు ఆరేడు మాసాల ముందర పంజాబ్‌లో ఎవరి పరిస్థితి ఏమిటి? సింహావలోకనమే ప్రస్తుత విశ్లేషణ. ాూశ్రీంశీ =ఝుస – చిన్న ఉద్యోగాలకు నైపుణ్యమే దన్ను పంజాబ్‌లో కాంగ్రెస్– అకాలీదళ్ ముఖాముఖి రాజకీయాల శకం ముగియడమే కాకుండా గత దశాబ్ద కాలంలో కొత్త రాజకీయ చిత్రం ఆవిష్కృతమైంది. పుట్టినిల్లు ఢిల్లీలో కన్నా మెట్టినిల్లు పంజాబ్‌లోనే ఆప్ సామాజికంగా, సంస్థాగతంగా బలోపేతమై ఉంది. 117 సభ్యుల అసెంబ్లీలో 94 మంది బలంతో 2022 నుంచి ఆప్ అధికారంలో ఉంది. వీరి బలం.. మధ్య –దక్షిణ మాల్వాలో బలంగా ఉండడంతోపాటు దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ విస్తరించి ఉండటం. యువ– మొదటిసారి ఓటర్లవుతున్న వారు దన్నుగా ఉండం, రైతులు, దిగువ మధ్యతరగతి ప్రజానీకం, దళిత వర్గాల మద్దతు పుష్కలంగా లభించడం ఆప్‌కు అనుకూలించనుంది. కేంద్రంలోని బిజెపి నేతృత్వపు ఎన్‌డిఎ ప్రభుత్వానికి స్థిరమైన ప్రత్యర్థిగా ఉండటం, రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో జరిగే బహుముఖ పోటీల్లో ఆధిపత్య పార్టీగా నిలిచే అవకాశం ఆప్ పరిస్థితిని స్థూలంగా మెరుగుపరుస్తోంది. బలహీనతలు – ప్రభుత్వ వ్యతిరేకత, పలు చోట్ల సర్కారు పనితీరుతో పాటు అధికారుల వ్యవహారశైలి ప్రతికూల భావనల్ని రేపడం. ఇప్పటికీ ఇంకా కొన్ని నియోజకవర్గాల్లో బూత్ స్థాయి కమిటీల ఏర్పాట్లలోనే ఉండటం వంటివి ప్రతికూలాంశాలుగా ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో 55 స్థానాల్లో బలమైన శక్తిగాను, 15 చోట్ల గట్టి పోటీదారుగాను 'ఆప్' నిలువనుంది. 8 నుంచి 10 స్థానాల్లో బలహీనంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి పంజాబ్ రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత నిర్మాణం ఉంది. అదిప్పుడు ప్రతిపక్ష హోదాలో పనిచేస్తోంది. అంతర్గత కుమ్ములాటలు పార్టీని వేధిస్తున్నాయి. పార్టీలో ఐక్యత లోపించి, సరైన దిశానిర్దేశ్యం లేక బలహీనపడిందే తప్ప పార్టీ కనుమరుగు కాలేదు. పిసిసి అధ్యక్షుడు అమరిందర్ సింగ్ రాజాకు ఇతర ముఖ్యనేతలైన మాజీ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చెన్నీకి పడట్లేదు. సుఖిందర్ సింగ్ రందావాతో సహా చాలా మంది స్థానిక నాయకులు పిసిసి అధ్యక్షుడిని వ్యతిరేకిస్తున్నారు. అయినా ఆయన్ని అధిష్టానం మార్చకపోవడాన్ని పార్టీ మెజారిటీ నాయకులు నిరసిస్తున్నారు. వీరి బలం.. అట్టడుగు స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణం– ఉనికి ఉండటం, అనుభవజ్ఞులైన జిల్లాస్థాయి నేతలుండటం. దాదాపు రాష్ట్రం అన్ని ప్రాంతాల్లోనూ కార్యకర్తల వ్యవస్థ, ఓటు బ్యాంకులున్నాయి. ప్రభుత్వ వ్యతిరేకత వల్ల సహజ లబ్ధిదారు కావడం. వీరి బలహీనతలు.. పార్టీలో నిరంతరాయంగా ముఠాకోరుతత్వం, వర్గపోరు కొనసాగటం. నాయకత్వ ఐక్యత కొరవడటమే కాకుండా పార్టీ అధినాయకత్వం ఈ సమస్యను పరిష్కరించకపోవడం. యువ ఓటర్ల మద్దతు లేదు. ఆప్‌ను, వారి ప్రభుత్వాన్ని ఎండగట్టే బలమైన 'న్యారెటివ్' ఏమీ లేకపోవడం. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ 22 చోట్ల పటిష్టంగా ఉండే అవకాశముంది. 13 చోట్ల గట్టిపోటీ ఇస్తుంది, 20 చోట్ల బలహీనంగా కనిపిస్తోంది. బలమైన పునాదులు, ఘనమైన చరిత్ర కలిగిన శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి) పంజాబ్‌లో ఇపుడు చతికిలబడి ఉంది. 2012 తర్వాత, ముఖ్యంగా బిజెపితో వేర్పడిన తర్వాత అకాలీదళ్ క్రమంగా బలహీనపడుతూ వస్తోంది. పతనవేగం అధికంగా ఉంది. సంస్థాగత, సిద్ధాంతపరంగా బలోపేతం అయితేనే చరిత్ర పునరావృతం కావచ్చు, పార్టీకి పూర్వవైభవం దక్కొచ్చు! వీరి బలం.. ఇప్పటికీ బలమైన విధేయవర్గం ఉండటం, గ్రామీణ ప్రాంతాల్లో వారి నెట్‌వర్కింగ్ ఇప్పటికీ ఉనికిలోనే ఉంది. సిక్కు సంప్రదాయ వాదుల్లో, కొన్ని సరిహద్దు నియోజకవర్గ ప్రాంతాల్లో అకాలీదళ్‌కి ఎంతో కొంత పట్టుంది. వీరి బలహీనతలు.. పార్టీ ఓటు బ్యాంకుల్లో పట్టుకోల్పోవడం, సంస్థాగతంగా పతనం వేగంగా సాగింది. నాయకత్వ లేమి కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. పట్టణ– యువ ఓటర్లలో పార్టీపై ఆసక్తి, వారిపైన పార్టీకి పట్టు లేవు.

# ఫార్మా రాజధానిగా హైదరాబాద్

## బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎమ్‌డి

**హైదరాబాద్ :**

భారత ఫార్మా రంగ రాజధానిగా హైదరాబాద్ నిలిచిందని ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఇండియా ఎమ్‌డి వికాశ్ అగర్వాల్ అన్నారు. హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల పరిధి పెరుగుతున్న నేపథ్యంలో బిసిజి తన సేవలను పలు నగరాలకు విస్తరిస్తోందని, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తర్వాత ఇప్పుడు హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఫార్మా ఉత్పత్తులలో మూడింటిలో ఒక వంతు, ఎగుమతులలో ఐదింటిలో ఒక్క వాటా కలిగి ఉందన్నారు. తెలంగాణ జిఎస్‌డిపిలో తయారీ రంగం 19.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. ఇది జాతీయ సగటు 17.7 శాతం కంటే ఎక్కువన్నారు.

# నెలఖారు కల్లా దేశ వ్యాప్తంగా బిఎస్‌ఎన్ఎల్ 4జి సేవలు

సిఎండి రాబర్ట్ జె రవి వెల్లడి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్‌ఎన్‌ఎల్ విస్తరణలో దూకుడుగా వ్యవహరిస్తోంది. వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ అందించడానికి వేగంగా చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుత సెప్టెంబర్ నెలాఖరు కల్లా దేశ వ్యాప్తంగా 4జిని పూర్తిగా అమలు చేసి, తమ వినియోగదారులందరికీ అప్‌గ్రేడ్ చేసిన నెట్‌వర్క్‌ను అందజేయనున్నామని బిఎస్‌ఎన్‌ఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ రాబర్ట్ జె రవి తెలిపారు. "సెప్టెంబర్ 27న దేశవ్యాప్తంగా 4జి స్వదేశీ సాంకేతికతను ప్రారంభిస్తున్నాము" అని రవి భారత్ డిజిటల్ ఇన్‌ఫ్రా సమ్మిట్ 2025లో వెల్లడించారు. ఆగస్టు 15న ఢిల్లీలో 4జి సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సేవల కోసం ఇప్పటివరకు ఒక లక్ష మొబైల్ టవర్లను ఏర్పాటు, అప్‌గ్రేడ్ చేసింది. తన నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మరింత పెంచి 5జి సేవలను అందించడానికి రూ.47,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. బిఎస్‌ఎన్‌ఎల్ 2024 జులై–సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.280 కోట్లు, అక్టోబర్ డిసెంబర్ త్రమైఆసికంలో రూ.280 కోట్ల నికర లాభాలను సాధించింది.

# పని ఎక్కువ.. పైసలు తక్కువ

## పండుగ రోజుల్లో గిగ్ వర్కర్లపై భారం పని గంటల పెంపు

**న్యూఢిల్లీ :**

ఇ-కామర్స్, డెలివరీ వేదికల్లో పని చేసే గిగ్ వర్కర్ల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయి. దసరా, దీపావళి పండగల సందర్భంగా ఆన్‌లైన్ విక్రయాలు, సరఫరాలు చాలా పెరిగాయి. ఒకప్పుడు పండుగ రోజుల్లో డెలివరీ వర్కర్లకు తక్కువ గంటల పని, స్థిరమైన ఆదాయాన్ని అందించే అవకాశంగా ఉండేవి. కానీ ఇప్పుడు అవి అత్యంత బిజీగా, ఒత్తిడితో కూడిన పరిస్థితులుగా మారాయి. మూడు సంవత్సరాల క్రితం, డెలివరీ వర్కర్లు ఒక రోజులో సుమారు 20 ఆర్డర్లతో రూ.600-800 సంపాదించగలిగేవారు. ఈ ఏడాది చాలామంది 14-15 గంటలు పనిచేసి, దాదాపు రెట్టింపు ఆర్డర్లను పూర్తి చేసినప్పటికీ, దాదాపు అదే మొత్తాన్ని మాత్రమే సంపాదిస్తున్నారు.దేశంలో 2020-21 నాటికి 77 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని నీతి అయోగ్ వెల్లడించింది. ఇది గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 నాటికి 1.2 కోట్లకు చేరారని అంచనా. 2029-30 నాటికి 2.35 కోట్లకు చేరొచ్చని తెలిపింది.

ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు
ఆర్థిక భద్రత లేకపోవడం ప్రధాన ఆందోళనగా ఉంది.
ప్రావిడెంట్ ఫండ్ వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలు లేకపోవడం.
శాశ్వత ఉద్యోగ అవకాశాలు తక్కువ.
రిఫెరల్ బోనసలు, అధిక గంటల వేతనాల్లో అసమానతలు.
పరిమితంగా సెలవులు.

ప్రస్తుత పండుగ సీజన్‌లో వివిధ ప్లాట్‌ఫారమ్‌లు 2.50 లక్షల మంది కంటే ఎక్కువ సీజనల్ వర్కర్లను నియమించుకున్నాయని అంచనా. ఈ సంఖ్య గత సంవత్సరం కంటే 20–25 శాతం ఎక్కువ. కంపెనీలు ఈ పెరుగుదలను సంబరంగా జరుపుకుంటున్నప్పటికీ, వర్కర్లు మాత్రం ఆర్డర్‌కు తగ్గిన చెల్లింపులు లేకపోవడంతో పాటుగా పెరిగిన పని భారాన్ని సతమతవుతోన్నారు. ఉద్యోగ నియామకాలకు కంపెనీలకు సాయం చేసే స్టాఫింగ్ సంస్థల డేటా ప్రకారం.. పండుగ వారాల్లో గిగ్ వర్కర్లు సాధారణ రోజులతో పోలిస్తే 60–80 శాతం ఎక్కువ ఆర్డర్లను డెలివరీ చేస్తారు. మరోవైపు గత సంవత్సరంతో పోలిస్తే ఆర్డర్‌కు చెల్లించే మొత్తం 25 శాతం వరకు తగ్గిందని ఆ రంగంలో పని చేసే వారు గగ్గోలు పెడుతున్నారు. బయట ఉపాధి లేక ఈ రంగంపైన ఆధారపడే గిగ్‌వర్కర్లు పెరగడంతో కంపెనీలు అదను చూసి ఆర్డర్‌కు చెల్లించే రేట్లను మరింత తగ్గించాయి.సాధారణ రోజుల్లో గిగ్ వర్కర్లు 12–18 ఆర్డర్లను కలిగి ఉంటే.. పండుగ సీజన్‌లో ఇది 22–32కు చేరిందని అడెకో ఇండియా డైరెక్టర్, జనరల్ స్టాఫింగ్ హెడ్ దీపేష్ గుప్తా తెలిపారు. క్విక్ కామర్స్‌లో ఆర్డర్‌కు చెల్లించే రేట్లు గణనీయంగా తగ్గాయన్నారు. 2024లో రూ.34 నుండి రూ.42 వరకు ఉన్న చెల్లింపులు 2025లో రూ.22–30కి తగ్గాయని గుప్తా తెలిపారు. కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు ఒక్కో డెలివరీకి రూ.15–25 మాత్రమే చెల్లిస్తున్నాయన్నారు. పీక్ అవర్స్‌లో రూ.13–15 సర్జ్ బోనస్‌లు అందిస్తున్నాయన్నారు. కానీ భారీ ట్రాఫిక్ కారణంగా వర్కర్లు పూర్తి చేయగల ఆర్డర్ల సంఖ్య తగ్గడంతో ఈ ప్రయోజనాలతో పెద్ద ప్రయోజనం లేదని అంటున్నారు.పని గంటలపై ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని టీమ్‌లీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణియన్ అనంత నారాయణన్ పేర్కొన్నారు. సాధారణంగా 8–10 గంటలతో పోల్చితే పండుగ సీజన్‌లో షిఫ్టులు 12–14 గంటలకు పెరిగాయన్నారు. తక్కువ చెల్లింపు, అధిక పని గంటలు గిగ్ వర్కర్లను ఆందోళన గురి చేస్తోన్నాయన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# వరసగా ఐదోరోజూ నష్టాల్లోనే..

**ముంబయి:**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ గరువారం కూడా నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25వేల దిగువకు చేరింది. గురువారం నిఫ్టీ 166.05 పాయింట్ల నష్టంతో 24,890.85 వద్ద ముగిసింది. అలాగే సెన్సెక్స్ ఉదయం 81,574.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,715.63) నష్టాల్లో ప్రారంభమైంది. ప్రారంభంలో కాసేపు లాభాల్లోకి వచ్చినా రోజంతా నష్టాల్లోనే కదలాడింది. చివరికి 555.95 పాయింట్ల నష్టంతో 81,159.68 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో బిఇఎల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌ల్లో జపాన్ మినహా మిగిలిన మార్కెట్‌లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్‌లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్లు, బంగారం ఔన్సు 3758 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మదుపర్ల సంపదగా భావించే బిఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించి రూ.457.4 లక్షల కోట్లకు చేరింది. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, హెచ్–1బీ వీసా రుసుము పెంపు, ట్రంప్ సుంకాలు వంటి ఆందోళనల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలూ ప్రభావం చూపాయి.



# సమీక్షా సమావేశము నిర్వాహించిన పార్లమెంట్ ఇంఛార్జి, డాక్టర్ గడ్డం శ్రీనివాస్ యాజజ వైస్ చైర్మన్ రాష్ట్ర రాజ డిపార్ట్మెంట్,జిల్లా చైర్మన్ కావలి చంద్రయ్య

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోనీ మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ కు సంబందించిన కమిటీతో ఈరోజు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో ఎర్పాట్ చెసిన సమావేశంకు జిల్లా చైర్మన్ కావలి చంద్రయ్యతో కలిసి వారి నియామకానికి సంబందించిన





విషయాలు మరియు బాధ్యాతలను అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పతకాలన్ని వివరించి త్వరలో జరగబోయే జిల్లా సమావేశ వివరాలను చెప్పి రావడము జరిగింది ఈ కార్యమాములో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కె శ్రీనివాస్ గారు,బి.బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ గారు,మంధా భాస్కర్, ధరణ్, నవీన్, ఇంకా మిగాతా సీనియర్ నాయకులు పాల్గొన్నారు

జై కాంగ్రెస్ జై భారత్ జై సంవిధాన్

# సకాలంలో వర్షాలు కురవాలని బొడ్రాయి తల్లికి జలాభిషేకం

**బొడ్రాయి తల్లి ఆశీస్సుల తో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**





**కోదాడ అక్షిత ప్రతినిధి**

సకాలంలో వర్షాలు కురవాలని బొడ్రాయమ్మ తల్లి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు ..గురువారం వారి ఆధ్వర్యంలో బొడ్రాయమ్మ తల్లికి జలాభిషేకం పట్టణ ప్రజలచే ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు, పట్టణ ప్రజలు ఆనందంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, నూనె సులోచన , నెమ్మాది దేవమని ,రామ్ శెట్టి కృష్ణవేణి ,రంగు శిరీష, వివిధ పార్టీల నాయకులు పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి వెంకటనారాయణ, రామినేని శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు ఎండి కాజా, ముత్యాలమ్మ తల్లి కమిటీ సభ్యులు వట్టివేళ్ల రవీందర్ రెడ్డి కౌన్సిలర్స్ తోట జ్యోతి శ్రీనివాస్ గంధం బాలేంద్ర పాండు, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, చీమ నరేష్ , పి ఏసు పాదం, కర్రీ సుబ్బారావు, నరసయ్య, ఒంటి పులి శ్రీను ,ఉప్పుగళ్ళ శ్రీనివాస్, పందిరి సత్యనారాయణ, జిల్లేపల్లి నాగేశ్వరరావు, వేముల రాముడు, తోట వెంకటేశ్వర్లు, సుంకర సత్యనారాయణ మురళి పుల్లయ్య , ఓం శ్రీనివాస్ మరియు పురపాలక సంఘం సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్' మహా భరోసా..

**8 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు సంపూర్ణ నగదు రహిత వైద్యం**

**సీజీహెచ్ఎస్ జ+నూ ప్యాకేజీల కింద 1,816 రకాల చికిత్సలు**

**గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రూ. 10 వేల కోట్ల బిల్లుల చెల్లిస్తోన్నాము.**

**సచివాలయంలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక భరోసా, నమ్మకం కలిగిస్తూ, ఎలాంటి భయాందోళనలు లేని ఒక చక్కటి ఆరోగ్య భద్రత వ్యవస్థను అందించాలనే సదుద్దేశంతో ప్రజా ప్రభుత్వం లి'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'లిను ప్రవేశపెట్టిందని రాష్ట్ర ఉప



ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైతే వైద్య ఖర్చుల కోసం అప్పులపాలై, వాటిని తీర్చలేక సతమతమవుతున్న దుస్థితిని మేము గమనించాం. ఈ పరిస్థితిని మార్చి, వారికి సంపూర్ణ నగదు రహిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాతో కలిసి 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను ప్రారంభించి ఉద్యోగులకు హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్రేమ, చిత్తశుద్ధికి ఈ పథకమే నిదర్శనమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం.. మానవీయ కోణంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుందని ఆయన ఉద్ఘాటించారు."ఉద్యోగులు కూడా మన కుటుంబ సభ్యులేనని, వారి యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందనే సదుద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని,









ఉప ముఖ్యమంత్రి హోదాలో నేను ఈ క్యాబినెట్ సబ్ కమిటీకి చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోగా, నా సహచర మంత్రులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు, శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, శ్రీమతి సీతక్క గారు సభ్యులుగా వ్యవహరించారు. మేమందరం ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, పకడ్బందీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నాం. దాని ప్రతిరూపమే ఈ 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'" అని వివరించారు.సుమారు 8 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు వారిపై ఆధారపడిన 29.80 లక్షల మంది కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 886 ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా ఉద్యోగులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఉచిత ఇన్‌పేషెంట్ వైద్య సేవలు పొందవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం జ+నూ ప్యాకేజీ రేట్లకు అనుగుణంగా 1,816 రకాల వైద్య, శస్త్రచికిత్సలను ఈ పథకం కవర్ చేస్తుందని వివరించారు. ఈ పథకం పారదర్శకంగా, సజావుగా సాగేందుకు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమాన భాగస్వామ్యంతో ఒక ప్రత్యేక 'ట్రస్ట్' ను ఏర్పాటు చేశామన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యం – మా ప్రభుత్వ చిత్తశుద్ధి

గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు తమ ఆరోగ్య భద్రత కోసం సకల జనుల సమ్మెతో సహా ఎన్నో పోరాటాలు చేసినా ఫలితం శూన్యమని విమర్శించారు. పదేళ్ల పాటు ఉద్యోగుల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన దాదాపు రూ. 10 వేల కోట్ల బిల్లులను తమ ప్రభుత్వం మానవీయ కోణంలో క్లియర్ చేస్తోందన్నారు. "ఆసుపత్రి పాలై అప్పులపాలైన ఉద్యోగి కళ్లల్లో ఆందోళన ఉంటే ప్రభుత్వానికి సరైన ఔట్‌పుట్ ఇవ్వలేడు. అందుకే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులను నెలకు రూ.2000 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వస్తున్నాం. ప్రతి 15 రోజులకోసారి నేనే భట్టి విక్రమార్క స్వయంగా సమీక్షిస్తూ ఒక్క రూపాయి కూడా పెండింగ్ లేకుండా చూస్తున్నాను," అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతతో రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు భట్టి తెలిపారు. అందులో భాగంగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని, అర్హులైన 1.06 కోట్ల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం ఇంతటి చిత్తశుద్ధితో పనిచేస్తున్న నేపథ్యంలో, ప్రతి ఉద్యోగి రెట్టింపు ఉత్సాహంతో, నిబద్ధతతో పనిచేయాలని డిప్యూటీ సీఎం కోరారు. పేదలకు సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఉచిత విద్యుత్, గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చడంలో ఉద్యోగులే నిజమైన వారధులుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరి డా. క్రిస్టినా జడ్ చోంగ్తూ, ఎడ్యూకేషన్ సెక్రటరి యోగిత రాణా, స్పెషల్ చీఫ్ సెక్రటరి జీఏడి బెన్ హర్ మహేష్ దత్ ఎక్కా, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివ చరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి తక్షణమే బహిష్కరించాలని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి మెమోరండం సమర్పించిన బేరి రామచందర్ యాదవ్

ఈశ్వరమ్మ యాదవ్ కు క్షమాపణ చెప్పాలి.. బేరి రామచందర్ యాదవ్ డిమాండ్

తెలంగాణా రాష్ట్ర యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహాస్వామి దేవస్థాన బోర్డు మెంబెర్ గా బీసీ వర్గం నుండి పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ గారికీఒక చిన్న పదవి వచ్చిన కారణంగా అగ్ర వర్ణాలకు చెందిన నాయకులు అక్కసు తట్టుకోలేక ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఈ వ్యాఖ్యలను వెంటనే ఖండించి శివచరణ్ రెడ్డి పార్టీ నుండి బహిష్కరించాలని ఈశ్వరమ్మ యాదవ్ కు క్షమాపణ చెప్పాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర యాదవుల ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా దుర్భషాలాడుతూ మాట్లాడిన ఆయన తీరుకు నిరసన తెలుపుతూ బేరి రామచందర్ యాదవ్ మిత్రబృందం కలిసి గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారికి వినతి పత్రం సమర్పించారు. బేరి గారితో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ కుల సంఘాల ఐక్యవేదిక మరియు మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు శ్రీ కొంటు ముకుందం గారు , తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఆర్కే సాయన్న ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర బీసీ కుల సంఘాల ఐక్యవేదిక మరియు బీసీ ఫెడరేషన్ ముఖ్య సలహాదారు శ్రీ పట్లూరి కృష్ణమోహన్ గారు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిసి కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ రాజశేఖర్ యాదవ్ గారు, పులి రాజేందర్ గారు, నోముల ప్రవీణ్ కుమార్ గారు, బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, ఉప్పల్ అధ్యక్షులు శ్రీ ఎం.వి.ఎస్ నాయక్ గారు, అన్నా నగర్ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్ గారు, బీ హెచ్ ఈ ఎల్ కీర్తి కుమార్ గారు, బిసి కుల సంఘాల ఐక్యవేదిక యువజన అధ్యక్షులు కొంటు సుమన్ గారు, సిద్ధార్థ ముదిరాజ్ గారు, శీను పటేల్ గారు, మరియు అనేకమంది బీసీ నాయకులు కార్యకర్తలు దీని పై తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారు తక్షణమే స్పందించాలని, ఈ సంఘటనను ఖండించాలని, శివచరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి బరిష్కరించి, తక్షణమే బహిరంగ క్షేమాపణ చెప్పాల్సిందే అన్నారు. లేకపోతే తెలంగాణా రాష్ట్ర యాదవుల ఆగ్రహానికి గురి కావాల్సిందే అని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. మల్కాజ్ గిరి కాంటెస్ట్ ఎమ్మెల్యే మండలి రాధాకృష్ణ యాదవ్, రాయదుర్గం యాదవ సంఘం యూత్ ప్రెసిడెంట్ నాగపురి అశోక్ యాదవ్, వంగూరి సందీప్ యాదవ్, గౌడ సంఘం రాజు గౌడ్, కృష్ణ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సాయిలు, పద్మశాలి రమేష్, రజక సంఘం కిషోర్, జాతీయ భవన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య, తదితర యాదవ్, బీసీ నాయకులు పాల్గొన్నారు.





రాజ్యసభ సభ్యులు ఎం అనిల్ కుమార్ యాదవ్ గారిని ఖైరతాబాద్ శాసనసభ సభ్యులు దానం నాగేందర్ అన్నగారి ఆఫీస్ దగ్గర మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ గారు సోమాజిగూడ డివిజన్ అధ్యక్షులు నారికేల్ల నరేష్ గారు రాములు చౌహాన్ గారు ఆకుల రాజు గారు అబ్దుల్ గని గారు బోదాస్ నాగార్జున గారు ఇంతియాజ్ గారు




# జనగామలో ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం..

ప్రారంభోత్సవంలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..







జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ, యాదాద్రి దేవాలయ బోర్డు సభ్యుడు లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభం..జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ గారు, యాదాద్రి దేవాలయ బోర్డు సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ గారితో కలిసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, పేద ప్రజల సంక్షేమానికి అంకితమై ఉన్నాయని తెలిపారు. నూతన జిల్లా కార్యాలయం పార్టీ కార్యకర్తలకు మార్గదర్శక కేంద్రంగా, ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా, పార్టీ కార్యక్రమాల సమన్వయానికి కీలక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఈ నూతన కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి, ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.



### నకిరేకల్ నియోజకవర్గం :-

అప్యాయతకు అడ్రస్ – ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

నియోజకవర్గంలో రోజువారీ పర్యటనలతో బిజీగా ఉండే ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఈ మధ్యాహ్నం నార్కట్‌పల్లి పట్టణానికి విచ్చేశారు. లంచ్ సమయం కావడంతో తాను ఇంటి నుంచి తీసుకువచ్చిన క్యారేజీని తనతో పాటు భోజనం చేయాల్సిందిగా విలేకరులను స్వయంగా ఆహ్వానించి వారితో కలిసి ఆప్యాయంగా భోజనం చేశారు. నాయకులకు, ప్రజలకు మాత్రమే కాకుండా మీడియా మిత్రుల పట్ల కూడా ఎమ్మెల్యే గారి ఆప్యాయత, చొరవ సమానత్వంగా ఉండటం నిజంగా హర్షనీయం...!!



# ఆలేరు బైపాస్ రోడ్డులో 'మద్రాస్ ఫిల్టర్ కాఫీ' షాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'మద్రాస్ ఫిల్టర్ కాఫీ' షాప్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులు, నిర్వాహకులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారికి పూలమాలతో ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు.







అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించి, అక్కడ అందుబాటులో ఉన్న ఫిల్టర్ కాఫీతో పాటు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, ఆలేరు పట్టణంలో యువత ఉపాధి అవకాశాలను సృష్టించే విధంగా కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం సంతోషకరమని అన్నారు. స్థానికంగా నాణ్యమైన సేవలు అందించే ఇలాంటి వ్యాపార సంస్థలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలు, సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, అభిమానులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల మండలం పెంచకల్ దిన్నె చెరువు సొసైటీ సభ్యుడు రాచూరి శ్రీను తేది 14-7-2026 మంగళవారం రోజున చేరు అలుగు వద్ద గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు గల వైరు తెగి కిందపడి ఉన్నది గమనించని రాచూరి శ్రీనుకి తగిలి విద్యుత్ షాక్ నకు గురై అపస్మారక స్థిత గురికాగా వెంటనే వైద్య చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా మరణించట్లుగా వైద్యులు తెలిపారని చనిపోయిన సభ్యుడు బి సి రజక కుటుంబానికి చెందిన వాడై బార్యా ఇద్దరు పిల్లలు కూతురు కొడుకు గాక తల్లి గారు కూడా ఇతనిపై జీవనాదరమని పేద మత్స్య కార్మికుడైన వీరి కుటుంబానికి శాఖా పరంగా ఆర్థికంగా సహాయం వచ్చునట్లుగా చేసి ఆదుకోవాలని సూర్యాపేట జిల్లా మత్స్య అభివృద్ధి అధికారి గారికి పెంచికల్ దిన్నె చెరువు సొసైటీ సభ్యులు ఇంజమూరి వెంకటయ్య సిరికొండ మట్టయ్య కుక్కడపు రామారావు సిరికొండ నాగయ్య యడవల్లి వెంకట కృష్ణ రాచూరి నాగేశ్వరరావు యామగాని రాంబాబు పెండెం రాములు తదితరులు విజ్ఞాపన పత్రం అందజేశారు.



ఈరోజు నార్కెట్‌పల్లి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద తూములను పరిశీలించిన నార్కెట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ జేరిపోతుల భరత్ కుమార్ గారు, వర్షాల నేపథ్యంలో చెరువుకు గండి పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా బలహీన ప్రాంతాల్లో మట్టిని వేయించి బలోపేతం చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.




# నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు.

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా గ్రామస్తులు,







ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పంచాయతీ భవనాన్ని పరిశీలించిన ఆయన, గ్రామాభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్‌ను పంచాయతీ కార్యాలయంలోని సర్పంచ్ కుర్చీలో స్వయంగా కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.









తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన ఆషాఢ బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రజలందరికీ ఆషాఢ బోనాల శుభాకాంక్షలు.గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారికి తొలి పూజ, తొలి బోనం సమర్పించడంతో ఈ పవిత్ర ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అమ్మవారి కటాక్షం ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాం.

తెలంగాణా బోనాలు

బోనాలు తెలంగాణాకల్చర్ ఆశడాబోనాలు తెలంగాణ

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం -- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు..!

**దేవరకొండ నియోజకవర్గం, చింతపల్లి మండల కేంద్రం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని, ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ






ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు.చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ శ్రీమతి రహేనా బేగం -- సిద్ధిక్ బాబా దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు.ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక ఆత్మగౌరవ చిహ్నమని, ఆ గౌరవాన్ని పేదలకు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గతంలో ఎన్నో కుటుంబాలు సొంతింటి కోసం ఎదురు చూసినా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వారి కలలు నిజమవుతున్నాయని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహకారంతో నాణ్యమైన ఇళ్లు నిర్మించి అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు,



గ్రామస్థులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలు ఎండిపోతున్న దుక్కులు



**మాడ్గులపల్లి,అన్వేషనేత్రం:**



జూలై నెలలో సాధారణ వర్షం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో రైతులు అనేక కష్టాలతో వరి పంట నాట్లు పెట్టాల్సిన టైం లో వ్యవసాయ బావుల వద్దకు సప్లై చేసే త్రీఫేస్ కరెంటు కోతలు దిగించడంతో ఆందోళనలో రైతులు.మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలో గత నెల రోజులుగా త్రీఫేస్ కరెంటు ఇవ్వాల్సిన అధికారులు వేల పాల లేకుండా కరెంటు కోత విధిస్తూ..12 గంటలకు గాను సుమారు 7 గంటలు సప్లై చేస్తున్నారు.రోజుకు 15 గంటలు త్రీఫేస్ కరెంటు సరఫరా...అందులో ప్రతిరోజు 10 నుండి 15 సార్లు కరెంటు అంతరాయం. కొన్ని గంటలు మాత్రమే కరెంట్ సప్లై ఇదేమిటని రైతులు సంబంధిత కరెంటు అధికారులను సంప్రదించగా సబ్ స్టేషన్లలో ప్రాబ్లం,లేదా వేరే ఇతర కారణాలు చెబుతూ ప్రతిరోజు కరెంటు అంతరాయం కలిగిస్తున్నారు.రైతులకు ఒకపక్క వర్షాలు పడక..కరెంటు సరిగా రాక దున్నిన దుక్కులు ఎండిపోతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అంతరాయం లేని 24 గంటలు కరెంటు రైతులకు అందించాలని విజ్ఞప్తి చేశారు.లేనియెడల సబ్ స్టేషన్ల ముందు రైతులు ధర్నా చేస్తామని పాములపహాడ్ రైతు అలుగునూర్ ఈదయ్య అన్నారు.





ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,అనుముల మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల కాలంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దొండేటి ప్రభాకర్ రెడ్డి గారు,నాగలి శంకర్ గారు,పానుగంటి మల్లయ్య గారు మరణించారు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు.



ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,అనుముల మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల కాలంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దొండేటి ప్రభాకర్ రెడ్డి గారు,నాగలి శంకర్ గారు,పానుగంటి మల్లయ్య గారు మరణించారు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు



జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాకు చెందిన శారీరక వికలాంగుడు స్వామి నాయక్ ప్రతిభకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారి ప్రశంసలు.జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాకు చెందిన శారీరక వికలాంగుడు స్వామి నాయక్ అసాధారణ ప్రతిభను యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండలో చూసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు అబ్బురపడ్డారు.చేతులు లేకపోయినా, కాళ్ల వేళ్ల సహాయంతో మొబైల్ ఫోన్‌ను చాకచక్యంగా ఆపరేట్ చేయడంతో పాటు, అదే కాళ్ల వేళ్లతో తెల్ల కాగితంపై "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య గారికి ధన్యవాదాలు" అని రాయడం అక్కడ ఉన్న వారందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.స్వామి నాయక్ ప్రతిభను అభినందించిన బీర్ల ఐలయ్య గారు, జనగామ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆయనకు అవసరమైన ప్రభుత్వ సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్వామి నాయక్‌ను శాలువాతో సన్మానించి, ఆయన ఆత్మవిశ్వాసం, పట్టుదలను బీర్ల ఐలయ్య గారు ప్రశంసించారు.





ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని, హాలియా పట్టణ కేంద్రంలో,రెండు రోజుల క్రితం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ మలిగిరెడ్డి లింగారెడ్డి గారి అత్తగారైన జానకమ్మ గారు మరణించారు.వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించి, శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు










RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట




# మళ్లీ గంభీర్ ౹ కోహ్లీ డిష్యూం డిష్యూం?

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మధ్య మళ్లీ విభేదాలు తలెత్తాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ప్రారంభానికి ముందు ఈ ఇద్దరు మాట్లాడుకోవడం లేదనే వార్తలు అభిమానులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. బర్మింగ్‌హామ్ వేదికగా జరిగే తొలి వన్డేలో ఆతిథ్య ఇంగ్లండ్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ కోసం భారత ఆటగాళ్లు బాగా సన్నదమయ్యారు. నెట్స్‌లో గంటల తరబడి చెమటోడ్చారు. అయితే ప్రాక్టీస్ సెషన్స్‌లో కోహ్లీ, గంభీర్ ఒక్కసారి కూడా మాట్లాడుకోలేదనే పోస్ట్‌లు సోషల్ మీడియా వేదికగా హల్‌ఛల్ చేస్తున్నాయి. విరాట్ కోహ్లీ నెట్ ప్రాక్టీస్ సెషన్‌ను ప్రత్యేకంగా గమనించిన గంభీర్.. అతనితో నేరుగా మాట్లాడకుండా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్‌కు చెప్పి మరీ మాట్లాడించడం ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియోలో అనవసర షాట్స్ ఆడబోయిన కోహ్లీ పలుమార్లు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ప్రాక్టీస్ సెషన్ ముగిసిన తర్వాత కోహ్లీతో గంభీర్ నేరుగా మాట్లాడకుండా బ్యాటింగ్ కోచ్‌తో మాట్లాడించడం ఈ విభేదాల వార్తలకు బలం చేకూరుస్తోంది. ప్రాక్టీస్ సెషన్స్ సందర్భంగా గంభీర్ తరుచూ శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్‌లతో మాట్లాడినట్లు తెలుస్తోంది. నేరుగా కోహ్లీతో గంభీర్ మాట్లాడిన సందర్భం ఒక్కటి కూడా లేదని ఓ జాతీయ మీడియా పేర్కొంది. ఫైనల్ ప్రాక్టీస్ సెషన్‌లో జట్టులోని ఇతర ఆటగాళ్లందరితో మాట్లాడిన గంభీర్.. కోహ్లీతో మాత్రం మాట్లాడకపోవడం చర్చనీయాంశమైంది. కోహ్లీ కూడా గంభీర్‌తో మాట్లాడే ప్రయత్నం చేయలేదు. దాంతో జట్టులో వాతావరణం అంతా సవ్యంగానే ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఐపీఎల్ సందర్భంగా పలుమార్లు ఈ ఇద్దరూ గొడవపడ్డారు. కానీ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రొఫెషనల్ ప్లేయర్లలా కలిసి మెలిసి పనిచేశారు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ.. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు ఈ ఇద్దరూ మాట్లాడుకోవడం లేదనే వార్తలు అభిమానులను గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఇప్పటికే టీ20ల్లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. కనీసం వన్డేల్లోనైనా గెలవాలని భావిస్తుంది. ఈ క్రమంలో కోహ్లీ, గంభీర్ మధ్య విభేదాలు మ్యాచ్‌ల ఫలితాలపై ఏ మేర ప్రభావం చూపుతాయోననే ఆందోళన అభిమానుల్లో నెలకొంది.



# వన్డేలను 40 ఓవర్లకు కుదిస్తే ఒప్పుకునేది లేదు

టి20 ల హవా, రకరకాల ఫ్రాంచైజీ లీగుల ఎఫెక్ట్ వల్ల వన్డే క్రికెట్ ప్రెజెంట్ తీవ్ర సంక్షోభాన్ని ఫేస్ చేస్తోంది. రీసెంట్ గా ఎడిన్‌బర్గ్‌లో జరిగిన ఐసీసీ యాన్యువల్ కాన్ఫరెన్స్ లో వన్డే మ్యాచులను 50 ఓవర్ల నుంచి 40 ఓవర్లకు కుదించేలా మేజర్ డిస్కషన్స్ జరిగాయి. ఈ హాట్ టాపిక్ పై మంగళవారం ఇంగ్లాండ్‌తో జరగబోయే ఫస్ట్ వన్డే మ్యాచ్ కు ముందు జరిగిన ప్రెస్ మీట్ లో ఇండియా వన్డే, టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చాలా స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యాడు. వన్డేలను 40 ఓవర్లకు మార్చాలనే ఐడియాను గిల్ కంప్లీట్ గా రిజెక్ట్ చేశాడు. వన్డే ఫార్మాట్ ను మళ్లీ ఇంట్రెస్టింగ్ గా మార్చడానికి బైలాటరల్ సిరీస్ ల కంటే పాత రోజుల్లో లాగా ట్రయాంగులర్ లేదా క్వాడ్రాంగులర్ సిరీస్ లను మళ్లీ స్టార్ట్ చేయాలని గిల్ ఒక క్రేజీ ఐడియాను ఐసీసీ ముందుకు తెచ్చాడు. “వన్డేలను 40 ఓవర్లకు తగ్గించాల్సిన అవసరం అస్సలు లేదు. మేము చిన్నప్పుడు ఆస్ట్రేలియా, ఇండియా, శ్రీలంక జట్ల మధ్య జరిగే ట్రయాంగులర్ సిరీస్ లను విపరీతంగా ఎంజాయ్ చేసేవాళ్ళం. రెండు వేర్వేరు బలమైన జట్లతో డిఫరెంట్ వెన్యూస్ లో తలపడటం వల్ల చూసే ఆడియన్స్ కు, ఆడే ప్లేయర్లకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ దొరుకుతుంది” అని 26 ఏళ్ల గిల్ అభిప్రాయపడ్డాడు. తన చిన్నతనం అంతా 50 ఓవర్ల క్రికెట్ తోనే సాగిందని, వరల్డ్ కప్ అనగానే ప్రతీ ఒక్కరికీ గుర్తొచ్చేది 50 ఓవర్ల మెగా ఈవెంట్ మాత్రమేనని చెప్పాడు. క్రికెట్ లో ప్రతీ ఒక్కరూ గెలవాలని కలలు కనే మోస్ట్ ప్రెస్టీజియస్ ట్రోఫీ 50 ఓవర్ల వరల్డ్ కప్పేనని గిల్ ఎమోషనల్ గా గుర్తుచేసుకున్నాడు.




# ఇంగ్లాండ్ నయా ఓపెనర్ గా జాకబ్ బెథెల్ ప్రమోషన్..

ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగబోయే త్రీ-మ్యాచ్ వన్డే సిరీస్ కోసం క్రేజీ సమరానికి టైమ్ ఫిక్స్ అయింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా మంగళవారం జరగబోయే ఫస్ట్ వన్డే మ్యాచ్ కోసం హోస్ట్ టీమ్ ఇంగ్లాండ్ తమ స్ట్రాంగ్ ప్లేయింగ్ ఎలెవన్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. ఈ మ్యాచ్ లో యంగ్ అండ్ డైనమిక్ ఆల్‌రౌండర్ జాకబ్ బెథెల్, సీనియర్ బ్యాటర్ బెన్ డకెట్‌తో కలిసి ఓపెనర్ గా బరిలోకి దిగబోతున్నట్లు మేనేజ్‌మెంట్ కన్ఫర్మ్ చేసింది. ఈ మ్యాచ్ ఇంగ్లాండ్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ జోస్ బట్లర్ కెరీర్ లో ఒక మైండ్ బ్లాకింగ్ పర్సనల్ మైల్‌స్టోన్ గా నిలవబోతోంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక




# సినిమా
CINEMA



# రావ్ బహద్దూర్ అందరూ చూడాల్సిన మూవీ

ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇటీవలే విడుదలైన 'రావ్ బహదూర్' చిత్రంపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన రివ్యూను పంచుకున్నారు. సినిమాను గొప్పగా తీసిన చిత్ర బృందాన్ని అభినందించారు. మనం సినిమాను ఎందుకు అంతగా ప్రేమిస్తామో మరోసారి గుర్తుచేసే అరుదైన చిత్రాల్లో 'రావు బహదూర్' ఒకటి. సినిమా ప్రేమికుడికి నాదొక చిన్న విన్నపం.. మీ జీవితంలోని మూడు గంటల సమయాన్ని 'రావ్ బహదూర్'కు ఇవ్వండి. కచ్చితంగా మీకు నచ్చుతుంది. అన్ని ప్రశంసలు అందుకునేందుకు దీనికి పూర్తి అర్హత ఉంది. వెంకటేశ్ మహా తక్కువ బ్జడెట్‌లో అద్భుతంగా రూపొందించారు. ఎంతో ధైర్యం, తనపై తనకు బలమైన నమ్మకం ఉన్న వాళ్లు మాత్రమే ఇలా తెరకెక్కించగలరు. ఇక సత్యదేవ్ తన నటనతో అదరగొట్టారు. ఇందులో ఎలాంటి అనవసరమైన హడావుడి లేదు, షార్ట్‌కట్‌లు లేవు. కేవలం స్వచ్ఛమైన కథ మాత్రమే కనిపిస్తుంది' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇలాంటి సినిమాలను కచ్చితంగా సెలబ్రేట్ చేసుకోవాలని అన్నారు.




# తండ్రి విజయ్ కోసం సంజయ్ త్యాగం

విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ 'సిగ్మా'తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విజయ్ సినిమా కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'జన నాయగన్' జులై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏడు నెలల నిరీక్షణ అనంతరం వస్తోన్న ఈ సినిమా కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. దీనికి లైన్ క్లియర్ చేయడం కోసం సంజయ్ తన సినిమాను వాయిదా వేసుకుంటున్నారని సమాచారం. సందీప్ కిషన్ కథానాయకుడిగా రూపొందిన 'సిగ్మా' చిత్రాన్ని జులై 31న విడుదల చేయాలని మొదట భావించారు. 'జన నాయగన్' జులై చివరి వారంలో వస్తుండటంతో.. ఈ సినిమా విడుదలను ఆగస్టుకు వాయిదా వేసినట్లు సమాచారం. గతంలో సంజయ్ ఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. ఇది తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన సినిమా అని చెప్పారు. ఆగస్టులో పెద్ద సినిమాలేవీ లేకపోవడంతో అప్పుడు రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక అప్‌డేట్ రావాల్సి ఉంది. ఇక విజయ్ కుమారుడు సంజయ్‌కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కేవలం దర్శకుడిగానే కాకుండా త్వరలోనే నటుడిగా కూడా వెండితెరకు పరిచయం కానున్నట్లు సమాచారం. ప్రముఖ నిర్మాత జీకేఎమ్ తమిళ్ కుమారన్ తన సొంత బ్యానర్‌పై సంజయ్‌ను హీరోగా పరిచయం చేయనున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. విజయ్ సినిమాల నుంచి వైదొలగిన నేపథ్యంలో ఆయన కుమారుడు వెండితెరకు పరిచయం కానున్నట్లు వార్తలు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# జపాన్‌లో తేలిపోయిన దురంధర్

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధురందర్' ప్రపంచవ్యాప్తంగా మంచి విజయాన్ని అందుకున్నప్పటికీ, జపాన్ బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన ఆరంభాన్ని నమోదు చేయలేక పోయింది. ఈ ఫ్రాంచైజీకి ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా భారీ ఆదరణ లభించగా, రెండు భాగాలు కలిపి రూ.3,100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి రికార్డులు సృష్టించాయి. అయితే జపాన్ మార్కెట్‌లో మాత్రం ఈ సినిమా ప్రారంభ కలెక్షన్లు నిరాశ కలిగించాయి. జూలై 10న జపాన్‌లో సుమారు 80 స్క్రీన్‌లలో గ్రాండ్‌గా విడుదలైన 'ధురందర్'కు విడుదలకు ముందు భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. రణవీర్ సింగ్ అభిమానులతో పాటు భారతీయ సినీ ప్రేమికులు కూడా ఈ సినిమాపై మంచి అంచనాలు పెట్టుకున్నారు. కానీ ఆ అంచనాలకు తగ్గట్టుగా ప్రేక్షకాదరణ లభించలేదు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434